# తగినశాస్తి

రచన :
శ్రీ అందవిల్లి కొండలరావు

ఎన్నాళ్ళనుంచో అనుకొంటూవున్నాను! మంచి పిక్చరు యెద్దైనావస్తే వెళ్లామని!

నేను అనుకున్నట్టు ఆరోజు విజయవారి "మాయా బజార్" లక్ష్మీటాకీసులోకి వొచ్చిలది.

ఇంతకుముందు ఆ పిక్చర్లోని పాటలు రికార్డువిని ఆనందించేను. ఎప్పుడు యీ సినీమావస్తుందా? అంటూ రన్నులు కొయలు కాచేటట్లుచూసేను! ఏలాగైతేనేం కొన్నాళ్ళకు ఆ పిక్చరు వచ్చింది జీతాలుకూడ ఆరోజే అందేయి!

బజారులోకి వచ్చేసరికి ఖాతాకొట్టువాళ్ళు బహు ఆప్యాయంతో పిలిచి పద్దుపుస్తకాన్ని చూపించేరు. అందులో జమకట్టవల్సిన సొమ్ముచూసేసరికి నా గుండెలు గుభేలుమన్నాయి! తప్పదుగామరి! ఇవ్వలేక యివ్వలేక! పైకి గాంభీర్యంగావున్నా యెదలో రోదిస్తునే కొంత కొంత చెల్లించేను ఆ పాటుబకాయి పెట్టగానే ముఖం చిట్లిస్తూ పుచ్చుకొన్నారు. మరియివ్వనట్టు!

అసలే చాలీచాలని జీతంతో యీ కరువు రోజుల్లో చావలేక బ్రతకలేక యిదౌతుండే స్కూలు మేష్టర్లకు ఆపాటి "ఛాయస్" యివ్వకపోతేయెలా?

ఎలాగైతేనేం! ముఖ్యాతి ముఖ్యములైన బాకీలుతీర్చి వాడిన ముఖంతో యిల్లుచేరుకున్నాను.

"ఏమండీ యివాళ యింత ఆలస్యం చేసేరెందుకూ? జీతాలు అందేయాయేం?"

నేను యింకా యింట్లోపల అడుగుపెట్టేనో లేదో, మాశ్రీమతికు నందేహాలు ప్రశ్నలున్న! నాకు ఒళ్ళు మండుకొచ్చింది. వచ్చీరావడంతోనే "ఏమండీ! చక్కని లిప్టన్‌టీ కావాలా? చల్లని తియ్యని అధరసుధారసంకావాలా?" అంటూ అడుగుతే యెంత యిదిగా వుంటుంది! అట్లాకాకుండ యిట్లాంటిమాటలంటే నాకెంత యిదిగావుంటుందో? మీరే చెప్పండి! 'ఆం! అందెయి. బాకీలుగూడ తీర్చేను ఇదిగో ఫదిరూపాయలు మాత్రం మిగిలేయి ఏదోకాస్త జేబు ఖర్చుకి మాత్రం మరికొంతాను!"

అంటూ ముఖం చిట్లించుకొంటూ పెరట్లోకిపోయి సబ్బుతో ముఖం మూడుసార్లు రుద్దుకొని యింట్లో కొచ్చి దువ్వాలుతో తుడ్చుకొన్నాను.

గ్లాసుకోపంచె, సిల్కులాల్చీ ధరించి "మనీపర్సు జేబులో పెట్టుకొనివచ్చేను వంటఇంట్లోకి "ఇదిగో, పారూ! యీ పదిరూపాయిలూ అట్టిపెట్టుకో, ఏది కావల్సి వస్తే అదేకొనుక్కో"

అంటూ పర్సులోనుంచి పదిరూపాయిల చిల్లర నోట్లు తీస ఆవిడచేతికిచ్చేను.

ఆశ్చరం! యీవిడకూడ ఆఖాతా కొట్టుషాహుకారులవలె అయిష్టంగానే పుచ్చుకుంది వాటిని! ముఖంలో యేమాత్రమెవా మందహాసం కన్పిస్తుందేమోఅని చూసేను! అబ్బే మచ్చుకైనాలేదు. నేమ వచ్చేవరకు వుండలేకపోతే బోంచేసి పడుక్కో అన్నాను. నేనువచ్చేసరికి కొంత ఆలస్యంకూడ ఔతుందనిచెప్పి గుమ్మందిగి పోతూంటే,

"ఏమండోయ్! పాలవాడికి నూనికీ డబ్బులివ్వాలి, అవిచ్చేయండి!" అని అంది. చెపొద్దూ ఆమాట వినేసరికి ఆమెను నమిలేయాలన్నంత కోపం వచ్చేసింది.

ప్రయాణమయి వెళ్తుంటే అతశకుపం మాటలు! నేను మరిసమాధానం యివ్వకుండా సరాసరి 'నేషనల్ కేవ్!'కి పోయి గరమీ గరమీ చా త్రాగి సినీమాహాలు ధగ్గరికి వెళ్ళేను దక్కను సిగరెట్టు కాలుస్తో!

ఆ హాలుదగ్గర గుమిగూడే ప్రజానీకమును చూసేసరికి ఇవాళ టిక్కెట్టు దొరకదు కాబోలు అని అనుకున్నాను:

ఆఖరికి అంతేఅయింది! బుక్కింగు ఆపీసు బందో చేసేరు. నాకుటికెట్టు దొరకలేదు హాల్లో అప్పుడే లైట్లు కూడా ఆరిపోయేయి "ఏంచేయను?" అని అనుకొంటూ అలా ఆడవారిగేటువైపు నడక సాగించేను.

అక్కడకూడ గండికీగావున్నప్పటికీ వాళ్ళకి మాత్రం టిక్కెట్లు దొరుకుతున్నాయ్!

అప్పుడనుకున్నాను! ఆడజన్మైనాయెత్తేను కాను! అథవా చిన్నప్పుడు నాటకాల్లో హీరో నాగేశ్వరరావు లాగ ఆడవేషాలు వేసినాబాగుండేది!

"ఏమండీ!" అంటూ ఆలోచనా ధీనుడనై యున్న నాచెవులకు ఆ పిలుపు మధురాతిమధురంగ సోకింది.

"ఎవరు చెప్మా!" అనుకొంటూ అవైపుచూసేను నాకళ్ళు జగేలుమన్నాయ్!

అక్కడొకఅప్టుడేట్ గర్లో" అతివయ్యారంగానిల్చొని వుంది. నావైపు సుస్మితముకార విందమునునిల్పి క్రీగంటి బూపులు చూస్తోవుంది.

ఆహా! "బ్యూటీఫుల్ గర్లో" అని అనుకొంటూ ఆమె దగ్గరకు వెళ్ళేను.

"మీకుగాని టికెట్టు అవసరముందా? నాదగ్గర ఓ రిజర్వుడు టికెట్టు అదనంగా వుంది"

నేను సంతోషంతో డబ్బిచ్చి టికెట్టు తీసుకున్నాను. ఆ సందర్భంతో మాయిద్దరి వ్రేళ్ళు కలిశాయి! ఆమె నేను ఒకక్షణం ఒకర్నొకరం చూసుకున్నాం!

ఇంతలో సినిమా "బిగిన్" కావడంవల్ల నేను తొందరగ వెళ్ళి ఓ రిజర్వుడు సీట్లో కూర్చొని వున్నాను. లైట్లు ఆర్పి సినీమా ప్రారంభించేసరికి ఆ వయ్యారి భామ నా ప్రక్కనే వున్న సీట్లో కూర్చుంది.

"నాకాడవాళ్ళ సీట్లో కూర్చోవడమంటే మహా ఇదిగావుంటుంది. నేనిక్కడ అంటే మీప్రక్కన, కూర్చోవడం మీకుగాని ఇదిగావుంటే నేను మరోచోటికి వెళ్ళిపోతాను! ఏమంటారు.?" నాకళ్ళలోకి అదోయిదిగా చూస్తూ మీరు హాయిగా కూర్చోవచ్చు! అని అన్నా!

సినీమా ప్రారంభించేరు. అంతా చీకటిగావుంది. మేము కూచ్చున్నచోట మా యిద్దరమే తప్ప మరెవరూ అనాడు ఆ సీట్లలో లేరు. త(ప్)క్కన సీట్లు మాత్రం జనంతో కిటకిటలాడ్తూ వున్నాయ్! సున్నితమైన ఆమెచేయి నా భుజంమీద పడింది.

సినీమా అఖరయింది. అందరూలేచి వెళ్ళిపోయేరు కొందరు యీలలు. సకిలింపులు, వేసుకొంటో!

"థ్యాంక్సు" అప్పుడప్పుడు యిటువంటి స్థలాల్లో కనిపిస్తుండండేం?" అంటూ చిరునవ్వుతో వీడ్కోలిచ్చి ఆ తన్వంగి రిక్షాలోకూర్చుని వెళ్ళిపోయింది నేను. నా అదృష్టానికి మురిసిపోతూ యింటికి వచ్చేను.

పర్సుతీసి పెట్లో పెట్టుకొందామని అనుకొని జేబులో చెయ్యిపెట్టేను ఇంకేముందీ? ఆపర్సు అందులోలేదు. గాభరాపడ్తూ జేబులన్నీ వెతికాను అందులోవుంటేగా? "అరరే. ఆ వగలాడి, ఎంతమోసంచేసింది! దానితళుకు బెళుకులుకి వుబ్బిపోయినందుకు "తగినశాస్తిఅయింది"! అని అనుకొంటూ నైట్ డ్రస్సు వేసుకొని మాశ్రీమతి దగ్గరకు వెళ్ళాను

చాల్లెండి అంత యిదిగావున్నవారు నన్ను సినీమాకి తీసుకు వెళ్ళకుండా మీ రొక్కరే వెళ్ళిపోతారా? కనీసం నాలో చెప్పనైనా చెప్పేరా?

"ఇదిగో, పారూ; నీ వంతలా ఆగ్రహిస్తే నేనేం చెప్పను! సినీమాహాల్లో వున్నానేగాని మనసంతా నీమీదే! ఏంచెయ్యను? రాను మొర్రో అంటే ఓస్నేహితుడు బలవంతాన తీసుకుపోయేడు; నా గుండెలమీద చెయ్యివేసి చూడు! యెవెంతయిదిగా కొట్టకుంటున్నాయో! రేపు నిన్న మరోసినిమాకి తప్పక తీసుకు వెళ్తాగా?" అంటూ యెన్నోవిధాలా ఆమెనుబ్రతిమాలించు తుదకామె ప్రసన్నురాలైంది.

